epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 215 | శనివారం | 01.02.2025



## మీ సేవలు భేష్

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాల అందజేత

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పర్యవేక్షలో పోలీసు శాఖ సేవలు భేష్ అని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, 24 గంటలు పనిచేసే ఏకైక ఉద్యోగి పోలీసే అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పౌరుల భద్రతకు ఎంతగానో కృషి చేసిన పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో మొత్తం కలిపి 69 మందికి ఉత్తమ ఉద్యోగి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చేర్యాలను మోసం చేసింది మీరే..

- బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నాయకుల ఆరోపణ

3 లో

### పాఠశాలల మరమ్మతు పనులు

## స్పీడప్ చేయాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



3 లో

General News



# హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ప్రమాదాల నివారణకు రహదారులపై హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌తో కలిసి కలెక్టర్ రహదారి భద్రతపై జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ, ఇతర ప్రధాన రహదారులు కలిసే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న చోట్లలో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన మొక్కల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హైదరాబాద్ జాతీయ రహదారి, శామీర్‌పేట్, ఉడుముల ఆసుపత్రి నుంచి యశ్వంతాపూర్, నెల్లుట్ల బ్రిడ్జి వద్ద, రాఘవపూర్ శివారు నుంచి బస్టాండ్ వరకు, ఛాగల్ శివారు నుంచి బస్టాండ్ వరకు పెండింగ్ లో ఉన్న రోడ్డు పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అలాగే జనగామ మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్ ల వద్ద, పెంబర్తి, నిడిగొండ, పాలకుర్తి నియోజకవర్గంలోని వావిలాల, మల్లంపల్లి, ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని కరుణాపురం, చిన్న పెండ్యాల గ్రామాల వద్ద, టోల్ గేట్ వద్ద ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా రెయిలింగ్, సీసీ కెమెరాలు, లైటింగ్ ను, రేడియం లైటింగ్ తో హెచ్చరిక బోర్డులను, ప్రమాద సూచిక బోర్డులను, పాదాచారుల జీబ్రా క్రాసింగ్ ను ఏర్పాటు చేయాలని, రహదారుల నుంచి నిర్దేశిత దూరం పాటించే విధంగా మద్యం దుకాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్, రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రమాదాలు జరగకుండా ఎన్జీఓల సహకారంతో బ్యారీకేడ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లాలో 90 శాతం మేర ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, పోలీసు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలల, కళాశాలల బస్ చోదకులతో సమావేశాలను నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమీక్ష సమావేశంలో జిల్లా రవాణా అధికారి జీవి. శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఘనపూర్ (స్టేషన్) ఏసీపీ భీం శర్మ, సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ముగింపులో భాగంగా శుక్రవారం జనగామలో ర్యాలీ నిర్వహించారు. చౌరస్తా నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఈ బైక్ ర్యాలీలో జనగామ జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.**

**- జనగామ, మన చౌరాస్తా**





# జనగామ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కందులకు రాష్ట్ర ప్రభుత్వం మార్కుఫెడ్ ద్వారా ఒక క్వింటాకు ధర రూ.7,550 మద్దతు అందిస్తుందని, రైతులందరూ తమ పంటను మార్కెట్ లోనే విక్రయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ అధికారి రంజిత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నరేంద్ర, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, చీటకోడూరు పీఏసీఎస్ సీఈవో భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలం ధర్దేపల్లి, విస్నూర్, చెన్నూరు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణల ఉన్నా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ తో పాటు సంబంధిత అధికారులతో పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# ఎన్‌యూసీ స్టేట్ మీడియా ఇంచార్జ్‌గా నాంపల్లి



**వరంగల్, మన చౌరాస్తా :** నేషనల్ యూనిట్ కాంగ్రెస్ (ఎన్‌యూసీ) తెలంగాణ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్‌గా వరంగల్ కు చెందిన ఆపరాతి నాంపల్లిని నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ అధ్యక్షుడు జూగల్ కిషోర్ ఉపాధ్యాయ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జాతీయ అధ్యక్షుడు జూగల్ కిషోర్ ఉపాధ్యాయ, రాష్ట్రంలో పనిచేస్తున్న సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Local News



# బీఆర్ఎస్ చేర్యాలను మోసం చేసింది

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రాంతానికి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ము రవి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ విమర్శించారు. చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో శుక్రవారం ఏర్పడి చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజుల్లో రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచి ఈ ప్రాంత భౌగోళిక రాజకీయ ఆర్థిక పరిస్థితులను ఏనాడు పట్టించుకోలేదని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి జేఏసీగా ఏర్పడి అనేక దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. నాడు ప్రతిపక్షంలో నేడు అధికారపక్షంలో ఉండి కూడా తమ నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో మంత్రులను ప్రభుత్వ అధికారులను కలుస్తూ కార్యక్రమాలతో పాటు లాబీయింగ్ చేస్తూ చేర్యాల ప్రాంత ముద్దుబిడ్డగా ఈ ప్రాంత అస్తిత్వం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. దొంగ ఓట్లతో దొంగ చాటున గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి పది ఏండ్లు అధికారంలో ఉండి డివిజన్ తీసుకురాలేక చేతగాక నేడు ప్రజల ఆదరణ పొందడానికి కల్లబొల్లి మాటలతో చిల్లర రాజకీయాలకు చేస్తున్నాడని ఆరోపించారు. ఓ రెండు పార్టీలతో కొత్త జేఏసీ ఏర్పాటు చేసుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, మీ అన్యాయాలను, అక్రమాలు, మోసాలను ప్రజల్లో ఎప్పటికప్పుడు ఎండకడతామన్నారు. ఇప్పటికైనా మీ స్వార్ధ రాజకీయాల కోసం నాడు చేర్యాల ప్రాంతాన్ని తాకట్టు పెట్టామని గులాబీ పార్టీ నాయకులు ప్రజల్లో ఒప్పుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు
సీనియర్ నాయకులు ఆదేపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ముస్త్యాల యాదగిరి, వెలుగల దుర్గయ్య, అంబాల రాములు గౌడ్, పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, మిట్టపల్లి నర్సిరెడ్డి, తాళ్లపల్లి రమేష్, రంగు శంకర్, బందీగ రాకేష్, కర్క సంతోష్ రెడ్డి, బైతి శ్రీనివాస్, మేడిచెల్మి రాకేష్, ఎండీ తాహెర్, ఎండీ జౌర్, అల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మనోహర్ స్వామి సేవలు అభినందనీయం

■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా

**జనగామ, మన చౌరాస్తా :** కారోబార్ స్థాయి నుంచి గ్రామపంచాయతీ సెక్రటరీగా 36 సంవత్సరాలు ప్రజలకు సుదీర్ఘ సేవలందించిన దోర్నాల మనోహరస్వామి అభినందనీయుడని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ లో మనోహర్ స్వామి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం ప్రతినిత్యం కొత్తదనంగా, చాలెంజ్ గా ఉంటుందని గ్రామంలో ప్రతి పౌరుడికి న్యాయం చేసే దిశగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఆ దిశలో మనోహరస్వామి సఫలికృతులయ్యారని అధికారుల, గ్రామ ప్రజల మన్ననలను పొందరని అన్నారు. కుటుంబానికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మనోహర స్వామి ఓ పేద బాలికలకు చేసిన రూ.5 లక్షల నగదు పురస్కార బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో డీపీవో స్వరూప, జిల్లా అధికారులు, శ్రీనివాస కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని తరిగొప్పుల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బానోతు రవీందర్ అన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన మచ్చ చిరంజీవులు స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన చిరంజీవులు, రుక్మిణి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మొగిలిచర్ల చంద్రమౌళి, మెట్టుగారి ఐలయ్య, పింగళి విజయపాల్ రెడ్డి, బిట్ల రవిశంకర్, తరిగొప్పుల కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి, వివిధ సంఘాల జిల్లా, మండల స్థాయి నాయకులు,ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహ్మద్ యూసుఫ్ పాషా, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, మారోజు కవిత, అజహర్ సుల్తానా, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, కౌడ లక్ష్మీనారాయణ, జంగ బాబు, తాడికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష, కరుణ, ఆర్ట్ టీచర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి

■ అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని జనగామ మండలం వడ్లకొండ, లింగాల గణపురం మండలం కుందారం జిల్లా పరిషత్ హైస్కూళ్లలో చేపడుతున్న మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా అత్యవసరమైన పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. పనులను నాణ్యతతో చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## బీసీ యుద్ధ భేరిని జయప్రదం చేయాలి

తీన్మార్ మల్లన్న టీం జనగామ కోఆర్డినేటర్ శ్రీనివాస్



**జనగామ, మన చౌరాస్తా :** బీసీల రాజ్యాధికారం లక్ష్యంగా ఫిబ్రవరి 2 వ తేదీ రోజు వరంగల్ హర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరిగే బీసీ యుద్ధభేరిని జయప్రదం చేయాలని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కోఆర్డినేటర్ తుప్పతి శ్రీనివాస్ కోరారు. ప్రతి బీసీ బిడ్డ ఒక్కతాటిపైకి వచ్చి కులాలకు అతీతంగా అందరు ఐక్యంగా సభను విజయవంతం చేయాలని, బీసీలు ఎన్నో ఏండ్లుగా వెనకబడిపోవడంతో రాజకీయంగా వెనకబాటు పడ్డామని, తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీలు చైతన్యం అయ్యారని, ఈ సభకు లక్షలాదిగా బీసీలు రావాలని ఆయన కోరారు.

## కురుమ సంఘం యువజన మండల ఉపాధ్యక్షుడిగా అశోక్



**బచ్చన్నపేట, మన చౌరస్తా :** కురుమ సంఘం యువజన ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్ కురుమ ఏకగ్రీవంగా ఎన్నీకయ్యారు.శుక్రవారం మండల కేంద్రంలో శ్రీబీరప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల యు వజన కురుమ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షుడిగా బండారి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ కురుమ, రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి చౌదరిపల్లి రవి కుమార్ కురుమ, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు అలేటి రాజు కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి జయ మల్లేశం కురుమ, రాష్ట్ర ఒగ్గు కళాకారులు రాగాల సారయ్య కురుమ, గుల్లని మధు కురుమ, మండల నాయకులు బేజాడి సిద్దులు, తుప్పతి చంద్రయ్య, జంగిటి సిద్దులు, ఎనుగుల కనకయ్య, కరికే కరుణాకర్, సత్తయ్య, మల్గ సిద్దులు, మంత్రి కరుణాకర్, గుత్తి సిద్దులు, మల్లేశం, అనిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.











































